నకీ అలాంటిభాగ్యం ఉంటుందేమో ఎవడుచూచాచ్చాడని బి. ఎ. క్లాసులో ప్రవేశించా. రాజ్యం ఉద్యోగంకోసం ప్రయత్నించింది. హైస్కూలులో మాష్టరుపని అయింది. పోస్టుఖాయము. మాఅబ్బాయికి 6 నెలలు వచ్చాయి. యింటిదగ్గఱ వంటలేదు, హోటలునుంచే కేరియర్ టిఫిన్ కాఫీ. కాఫీపెట్టడం ఉద్యోగం తప్పిపోయిందని సంతోషపడ్డాకాని కుర్రాడ్ని ఎత్తుకోమోయవలసి వచ్చేది. నేను కాలేజినుంచి రావడం మొదలు మళ్ళీపోయేదాకా నా చంకదిగడు. మా అబ్బాయి రాజ్యందగ్గర అట్టినే ఉండేవాడుకాడు. అదృష్టవంతురాలు వాడికి పాలిస్తేగదు ఆవిడ. డబ్బాపాలేగా ఏపుస్తకంలోనో ఆడవాళ్ళు పిల్లలకు పాలివ్వగూడదని. ఆరునెల లయిన తర్వాత అని చదివిందిట. అది క్షేమమని మానేసింది పాలివ్వడం. ఇంక పిల్లాడికి తల్లెందుకు జ్ఞాపకం ఉంటుంది. హైస్కూలునుంచి నాలుగున్నరకు తిరిగివచ్చేది. కుర్రాడిని ముద్దులాడి పుయ్యాల్లో కూలేసేది ఇలా గడచిపోయేయి రెండేళ్ళు.

నేను సెకండుక్లాసులో బి.ఏ. ప్యాసయినాను. నాకేవడిస్తాడు ఉద్యోగం. మాఆవిడ ఆడది కాబట్టి పాసయిందోలేదో అలాగ ఆర్డరు వచ్చింది. ఇప్పుడు 50 రూ జీతమయింది.

ఒకనాడురాత్రి మాఆవిడ దగ్గరకువచ్చి పక్కనకూర్చుంది. ఇలావినండీ అంది "ఏమంటే మనకి రత్నంలాంటి కుర్రాడు కుర్రది పుట్టారు. వీళ్ళిద్దరు మనకిచాలు. ఇకొద్దు. మనము "బర్తుకంట్రోలు" మొదలపెట్టాలి. నేను చెప్పినట్టుచేస్తే మీరు ఉద్యోగము చెయ్యనక్కరలేదు. నేనుగడించి తెస్తాను. మీరు యింట్లో చూస్తూ ఉండండి" అని మధురమైన గాత్రంతో పలికింది.

అలాగే అనక తప్పిందికాదు. ఏమాట్లాడినా యిప్పుడు మాఆవిడపైన, నేను క్రింద. చూశారా ఎలా మారిపోయిందో! కాలం మారిపోవడమంతా అసత్యంకాదు. మనయింట్లోనే మారిపోయిందంతా అనుకొని కాలముగడుపుతున్నా.

—జె. వి. రమణారావు.

---

# ఆశాభంగము

రామారావు పోస్టాఫీసులో గుమాస్తా. అతనికి ఏబదిరూపాయలు వేతనం. 30 ఏళ్లుంటాయి పిల్లలు లేరు. అతను అతనిభార్యయే. రామారావొక గ్రాడ్యుయేటు, మంచి తెలివైనవాడు. అతని భార్య చక్కనిది. ప్రియతమాంబని తయారుచేసి సరీగా ఫస్టులిస్టులో వేసయేట్టు చేశాడు భర్త ఎస్. ఎస్. యల్. సి. క్లాసులో.

వేణీప్రసాదుడు సుగుణఖని. పాతికేళ్లుంటాయి. పట్నంలో పట్టపరీక్ష చదువుతూన్నాడు. మంచి తెలివైనబుఱ్ఱ. వేసవికాలపు సెలవలిచ్చారు. ఇంటికొచ్చేశాడు. తండ్రికి వేణీప్రసాదుడనిన అమిత గారాబము. ఒక్కడే సుతుడు. వీడొక భావకవి. మంచి వ్యాసకారుడుకూడ. అందుచేత అనేక పత్రికలసంపాదకు లతన్నికలసి వ్యాసములుపంపుడని కోరతూండేవారు. అతడు నిరాడంబరజీవి. ఒక ఖద్దరుచొక్కా, పంచా, ఇది అతని వేషం. తండ్రి వివాహము చేస్తానన చదువైతే గాని చేసుకోనన్నాడు.

వేణీప్రసాదుడు పొరుగునేగనుక రామారావింటికి పోతూండేవాడు ఉబుసుపోకకు. అతడనిన రామారావునకుకూడ యిష్టము. రా[illegible]ను ప్రియతమాంబకుకూడ అతనితో చొరవకలిగింది.

వేణు వ్రాసినవ్యాసములను, చదివి, నవ్వి, ఆనందించి, మధ్యాహ్నకాలము వెళ్ళబుచ్చుతూండేవారు. ఒకనాడు రామారావు, వేణీప్రసాదుడు, ప్రియతమాంబ ముగురు బీచికిపోయి అక్కడ కూచొన్నారు.

రామా—ప్రసాద్! నువ్వేమిపోయి పట్నవాసపు ప్యాషను అబ్జక్టు చేయలేవు?

ప్రసా-నాకిష్టములేదండీ "ప్యాషన్స ఆర్ ది అవుట్ కమ్సు ఆఫ్ ప్యాషన్సు" అన్నాడో కాయన. "I am neither a passionate man, nor a fashionable man."

ప్రియ—అయితే students నన్ను mock చేయటంలే?

ప్రసా—నేను నొచ్చుకోను. అలానాదారిని నే పోతా.

రామా—నిజమే ఏనుగుపోతూంటే కుక్కలరవటంలే, అర్థంలేంది హానుమంతులు కిచకిచలాడటంలే?

ప్రియమాంబ వానిని మెచ్చుకొనెను. వాని యొక్క నిరాడంబరజీవనము, simplicity ఆమెను ఉప్పొంగించెను. మనస్సుం పొంగెను. ప్రేమమయ దృక్కులు ప్రియతమాంబ ప్రసాదుపై ప్రసరింపజేసెను. రామారావు కుశాగ్రబుద్ధి. అంతేచెప్తే చాలు. గమనించాడు, లేచాడు, "ఇక పోదాము" న్నాడు. సరెఅన్నాడు వేణీప్రసాదుడు.

వేణీప్రసాదుడుగంభీరహృదయుడు. మనశ్చాంచల్యమేమాత్రము లేనివాడు. కాలేజీలో ఇంత తెలివైనవాడు లేడంటూంటారు. తన simplicity వల్ల తన సాహాధ్యాయ తృణసముదాయాన్ని పాశముమల్లే కలేశాడు. ఇటువంటి సహృదయుని, నిడంబరజీవిని, యోవనత, దేశజ్ఞానముగల స్త్రీ ప్రేమింపదా. రాధాకాంతబాబు తనయ, శారద, మొదలగు అతని ఆడుసహాధ్యాయులు, ప్రసాదునితో మెల్లప్పుడు నుండుటకు కాక్షింతురు. సాయంతమున షికారునకై పిలుచుచుందురు సినీమాకు గొనిపోవుదురు. తమ ప్రత్యేకపుగదులకు తీసుకొనిపోయి, ఉపహారముల నిడుచుందురు. గంటలకొలది మాట్లాడుదురు. ఏమిలాభము నిశ్చలచిత్తుడు, ప్రసాదుడు, అందరియెడలను సోదరభావము కలవాడు. అలాంటప్పుడు మనప్రియతమ వీనిపై ప్రేమమదృక్కులు ప్రసరింపజేసిందంటే ఆశ్చర్యమేమి.

రామారావు సుందరుడు, మంచి స్థితిపరుడు. అతనికి సాలునా పదిబళ్ళగింజలొస్తాయి. భూములపైకి సంవత్సరానికిరెండుమూడుసారులు వెల్తుంటాడు. తన మామగారు అత్తగారు చనిపోవుటవలన వారిఆస్తి తమయేకపుత్రిక ప్రియతమాంబకు వచ్చెను

రామం యిప్పుడు భూములపైకి పోయాడు. పోవునప్పుడు మీావదినెను జాగ్రతగా చూచుచుండుమని వేణీప్రసాదునితో చెప్పి పోయెను. వేణు ఆమెకు తగిన సదుపాయాలు మాత్రమే చేయుచుండెను.

* * * *

హాయిగొలుపు పిల్లవాయువులు సంద్రపునీటి మీాంచివస్తొన్నాయి. శశి నీలిపట్టామీాద సాపిన మణివలె ప్రకాశించుచుండెను. సముద్రతీరము ఎలక్ట్రిసిటీతో దేదీప్యమానంగా వెలిగింపబడివుంది. దూరాన ప్రియతమ ప్రసాదులు కూచొన్నారు.

ప్రియ—వేణూ మీాఅన్నగారు యీరోజున రాలేదేమిచెపుమా? ఈరోజున వచ్చెదనని పోయిరి?

వేణు—(దగ్గుచు) పని యింకను కాలేదు గాబోలు.

ప్రియ—అయిపుడవలె.

ఇంతలో వెనుక నేదో శబ్దముఅయ్యెను. ప్రియతమాంబ ప్రసాదుని కౌగలించుకొనెను. వేణూరకుండెను.

ప్రియ—యేమిటాశబ్దము.

వేణు—(అటునిటు చూచుచు) బోటుకర్రి తిరుగబడినది.

ప్రియ—ఇంతేనా.

అనియిట్లు కొంతసేపుగడపి వారింటికిమరలిరి.

* * * *

మరునాడు, రాత్రి ఆరుగంటల సమయము. చిరుచీకటులు నలుగెడల క్రమ్ముకొని యున్నవి. అప్పుడు వేణు తలుపుతట్టాడు. ఆమె తలుపుతీసి "ఏమింత ఆలస్యమాయెను వచ్చుటకు అని అడిగెను."

వేణు—"కొంచెము పనియుండెను రాలేక పోయితిని కాని నేడు నీవు సినీమాకువచ్చెదవా?

"కొంచెముసేపాలోచించి వచ్చెదనుండుడు" అని గుడ్డలుమార్చి గులాబిపువ్వుకుమల్లే తయారై వచ్చింది ప్రియతమ్. ఇద్దరును చిరకాలపు స్నేహితులకుమల్లె చెట్టాపట్టా లేసుకొని సినీమాహాలు చేరుకొని కుర్చీలపై నాసీనులైరి. సినీమా ప్రారంభింపబడెను. నాయకీనాయకుల పరిమిత ప్రేమను జూపుకొనుచుండిరి. అప్పుడు ప్రియ మెల్లగ తనచేయి వానిపైకి పోనిచ్చెను. అతడు ఆమె భుజముపై చేయివేసి దగ్గరకు లాగుకొనెను. ఇద్దరును తెరపైని నాయకీనాయకులకుమల్లె ఎవరైన చూచెదరన్నభీతి యిసుమంతైన లేకుండ మెన కుర్చీపై నాయకీనాయకులు ప్రేమమయ సంద్రమున కుర్చీలను పడవలపై నీదుచుండిరి. ఒకరినొకరు ముద్దిడుకొనుచుండిరి. ఇంతలో గణగణమని గంటమ్రోగెను. వేణీప్రసాదుడు త్రుళ్ళిపడిలేచెను. ఇద్దరును యీవలకువచ్చిరి.

భుజముపై చేయివైచుకొని పోతూన్న నవ ప్రియతమ ప్రసాదులకు మహాలక్ష్మీభవనము కనుపించెను. మనసొప్పింది కాదు. అప్రయత్నముగా వాళ్ళకాళ్లు వాళ్ళనటు లాక్కెళ్ళిపోయాయి.

* * * *

తెలతెలవారుతూంది. సూర్యకిరణాలు కిటికీ గుడ్డలోంచి మందంగా లోపలి కొస్తూన్నాయి. ప్రియతమాంబ లేచింది. ప్రక్కను చూసుకుంది వేణు లేడు. ఇంటికి పోయాడని క్రిందకువచ్చింది. ఒక టాక్సీ ఖాళీది ఆదారిని పోతూంటే దానిని హోటలుబాట్రోతుచేత పిలిపించి దానందు అధిష్టించి యిలుచేరుకొనెను

ఒక ట్రంకుపెట్టె ప్రక్కనిడుకొని దంతధావనం చేస్తూన్నాడు రామారావు. ప్రియతమ్ టాక్సీ దిగడమేతడవుగా.

రామా—ఎక్కడకు పోయావు.

ప్రియ—మా స్నేహితురాలు పిలిచింది పోయాను.

రామా—మరి వేణీప్రసాదుడెందుకు?

ప్రియ—నేను సాయము తీసుకుపోయాను.

రామా—వెంకిగాడు మీరిద్దరు సినీమాకు పోయారని చెప్తోన్నాడు.

ప్రియ—వాడితో అలా చెప్తేగాని చికాకు పడతాడని అలాచెప్పా.

* * * *

మధ్యాహ్నం భోజనాలుచేసారు. రామారావు "నెరజాణ" చదువుతోన్నాడు. ప్రియతమ్ తమలపాకులు చీరి యిస్తోంది రామారావుకు.

ఇంతలో తలుపుగుద్దిన చప్పుడైంది. ప్రియతమ్ పోయి తలుపుతీసింది. హోటలు బంట్రోతు ఉంగరమొకటి యిస్తూ "అమ్మా బాబుగారిది తీసుకోండమ్మా."

"ఎప్పుడురా మరిచిపోయారు బాబుగారు"

"నిన్నరాత్రి మీరిద్దరు రాలేదమ్మా" అని చెప్పి యిచ్చేసిపోయాడు. ప్రియతమ్, రామారావుదగ్గరికి పోయి "ఏమిటిది" అంది. రామారావు నవ్వుతూ "మోసపోయావు" అని ఉంగరము తీసుకొని నవ్వుతూ—

ఆనాడు సముద్రపొడ్డున నీవు వేణీప్రసాదుని పై ప్రేమమయదృక్కులు బరుపుట నే గమనించలేదనుకుంటివా? సచ్చరిత్రుడగు వేణీప్రసాదుడు నీకు లొంగుననుకుంటివా? ఉత్త మోసపోయితివి. సముద్రతీరమున నీవు కౌగలించుకొనిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. సినీమాలో నీతో ఆనందించిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. లక్ష్మీభవనమున నీతో సుఖించిన వేణీప్రసాదు డెవరనుకుంటివి. నేనే. ఆనాడే అనగా నేను ఊరికి వెళ్లెదనని చెప్పిన మరునాడే వేణీప్రసాదుడు వారి తాతగారింటికి పోయెను.

* * * *

వర్ష మొక్కమారుగా వచ్చింది. గాలివీస్తోంది. తడిసెద మనుభయము వేసెను. రామారావు యింటరుగుమీద నిలబడ్డాము. "ఆశాభంగము పొందితివి" అన్న రామారావుమాట వినవచ్చెను. ఒకరినవ్వు! మరియొకరినవ్వు! ఆవర్షపుహోరులో లీనమైపోయినవి. రామారావు కుశాగ్రబుద్ధి! వేణీప్రసాదుడు నిశ్చలచిత్తుడు!

—వి. వి. జోగారావు.

---

# నరునికోర్కెలు.

ఉదయం 8 గంటలవుతుంది. అప్పుడే కాఫీ పుచ్చుకొని బయల్దేరాను బ్రహ్మగార్ని దర్శించుకొందామనే కోర్కెతో, నేను వెళ్లేసరికి ఆయన యింకా టాయిలెట్ కాలేదంటే విజిటింగుకార్డు పంపించి హాలులో సోఫాపై కూర్చొనియున్నాను. సుమారు 10 గంటలకు ఆయన చేతితో ఒక కాగితం నోట్లో సిగరెట్టుతో హాజరయి కూర్చొని ఏమిటి సంగతులు అంతాక్షేమమా అని టేబిలుమీదనున్న కాలింగ్ బెల్లు (calling bell) నొక్కాడు. యింతలో బంట్రోతు రెండుకప్పుల టీతో హాజరయినాడు. టీ పుచ్చుకుంటూ కులాసాగా మాట్లాడుకొంటూ యున్నాము. టీ కప్పులు కాళీచేసి టేబిలుమీద పడవేసి చెరొకసిగరెట్టు ముట్టించాము. "ఏమిటోయ్ మీప్రజాసంఘము ముతరఫున మాట్లాడ డానికివచ్చేవా ఏమిటి?" అని అడిగేరు. "ఏమిటి ప్రజాసంఘ మేమిటి. అంటూ ఆశ్చర్యంతో తెల్లబోయి అడిగేను." నీకు తెలియదా లేక తెలిసిఅడుగుచున్నావా. అని అడిగేరు. "నాకేమీ తెలియదుప్రభూ" అన్నాను. "అయితే యీకాగితంచూడు నీకన్ని సంగతులు బోధపడ్తాయి" అనితాను తెచ్చిన కాగితంచూపిస్తూ అన్నారు. ఆకాగితంతీసి చూచేనుగదా. అదియొక పిటీషను. అందులో ఇట్లున్నది.

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులూ సృష్టికర్తలూ అగు శ్రీశ్రీశ్రీ బ్రహ్మదేవులుగారికి భూలోకవాసులగు చిత్రవిచిత్ర సాధారణపురుషులు. (చిత్రపురుషులు అనగా పెంఢికట్ పురుషులు విచిత్రపురుషులుఅనగా దొరవేషముతో యున్న హిందువులు. సాధారణపురుషులు అనగా సనాతనులు) సవినయముగా ప్రార్థించి దాఖలు